మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి

మంగళవారం 5 నవంబరు 2024 పేజీలు 8

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఏను మరేటర్ల కు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించడానికి ఎన్యుమరెటర్లు సుశిక్షితులు కావడం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేసేందుకు ఎన్యుమరెటర్లుగా ఉపాధ్యాయులను నియమించడంతో సోమవారం మధ్యాహ్నం నుండి అన్ని మండలాలు మున్సిపాలిటీల్లో ఎన్యుమరెటర్లకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ కొత్తకోట మున్సిపల్ కమిషనర్ కార్యాలయ సమావేశ మందిరం, మదనపూర్ మండలానికి సంబంధించిన రైతు వేదికలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. సర్వే చేయడంలో ఏ చిన్న అనుమానం లేకుండా పూర్తిస్థాయి శిక్షణ తీసుకోవడం చాలా ఆవశ్యకమని లేని పక్షంలో అనుమానంతో తప్పులు చేసే ప్రమాదం ఉంటుందన్నారు. అనుమానాలు ఏమున్నా నివృత్తి చేసుకోవాలని ఎన్యుమరేటర్లను సూచించారు. ఎన్యుమరెటర్లకు కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టారు. సర్వే నమూనా ఫారాలు అందరికీ ఇవ్వడం జరిగిందని, వీటితో పాటు సర్వేకు అవసరమైన అన్ని మెటీరియల్ ఎన్యుమరెటర్లకు అందజేయడం జరిగిందని తెలిపారు. వాటిని పరిశీలించి అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. నవంబర్ 6వ తేదీ నుండి కేటాయించిన ఎన్యుమరేటర్ బ్లాక్ ఎక్కడుందో తెలుసుకొని కుటుంబ జాబితా తయారు చేసుకోవాలని, నవంబర్ 9 నుండి ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభించాలని సూచించారు. సర్వేలోని ప్రశ్నావళిలో స్టార్ గుర్తు ఉన్న ప్రతి ప్రశ్నకు సమాధానం కోడ్ రూపంలో నమోదు చేయాల్సి ఉంటుందని, అందువల్ల పుస్తకంలో ఇచ్చిన అన్ని కోడ్ లను జాగ్రత్తగా చూసుకొని అవగాహన చేసుకోవాలని సూచించారు. సర్వే చేసిన నివేదికను ఏ రోజుకు ఆరోజు సంబంధిత పంచాయతీ సెక్రటరీలకు , మున్సిపల్ కమిషనర్ కు అప్పగించాలని, అదేరోజు ఆన్లైన్ లో డాట నమోదు చేసి రిపోర్టులను జాగ్రత్తగా భద్ర పరచేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రతి ఎన్యుమరేటర్ కు తన బ్లాక్ పరిధి ఎక్కడి నుండి ఎక్కడ వరకు ఉందో స్పష్టంగా తెలుసుకోవాలని అందుకు పంచాయతీ సెక్రటరీలు, మున్సిపల్ వార్డు అధికారులు బాధ్యత తీసుకొని ఎన్యుమరేటర్లకు చూపించాలని ఆదేశించారు. కొత్తకోట మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, మదనాపూర్ మండలం ప్రత్యేక అధికారి మల్లికార్జున్, తహసిల్దార్ అబ్రహం లింకన్ ఎంపీడీఓ ప్రసన్నకుమారి, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**కొత్తకోట మేజర్ న్యూస్ :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించడానికి ఎన్యుమరెటర్లు సుశిక్షితులు కావడం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేసేందుకు ఎన్యుమరెటర్లుగా ఉపాధ్యాయులను నియమించడంతో సోమవారం మధ్యాహ్నం నుండి అన్ని మండలాలు మున్సిపాలిటీల్లో ఎన్యుమరెటర్లకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ కొత్తకోట మున్సిపల్ కమిషనర్ కార్యాలయ సమావేశ మందిరం, మదనపూర్ మండలానికి సంబంధించిన రైతు వేదికలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. సర్వే చేయడంలో ఏ చిన్న అనుమానం లేకుండా పూర్తిస్థాయి శిక్షణ తీసుకోవడం చాలా ఆవశ్యకమని లేని పక్షంలో అనుమానంతో తప్పులు చేసే ప్రమాదం ఉంటుందన్నారు. అనుమానాలు ఏమున్నా నివృత్తి చేసుకోవాలని ఎన్యుమరేటర్లను సూచించారు. ఎన్యుమరెటర్లకు కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టారు. సర్వే నమూనా ఫారాలు అందరికీ ఇవ్వడం జరిగిందని, వీటితో పాటు సర్వేకు అవసరమైన అన్ని మెటీరియల్ ఎన్యుమరెటర్లకు అందజేయడం జరిగిందని తెలిపారు. వాటిని పరిశీలించి అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. నవంబర్ 6వ తేదీ నుండి కేటాయించిన ఎన్యుమరేటర్ బ్లాక్ ఎక్కడుందో తెలుసుకొని కుటుంబ జాబితా తయారు చేసుకోవాలని, నవంబర్ 9 నుండి ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభించాలని సూచించారు. సర్వేలోని ప్రశ్నావళిలో స్టార్ గుర్తు ఉన్న ప్రతి ప్రశ్నకు సమాధానం కోడ్ రూపంలో నమోదు చేయాల్సి ఉంటుందని, అందువల్ల పుస్తకంలో ఇచ్చిన అన్ని కోడ్ లను జాగ్రత్తగా చూసుకొని అవగాహన చేసుకోవాలని సూచించారు. సర్వే చేసిన నివేదికను ఏ రోజుకు ఆరోజు సంబంధిత పంచాయతీ సెక్రటరీలకు , మున్సిపల్ కమిషనర్ కు అప్పగించాలని, అదేరోజు ఆన్లైన్ లో డాట నమోదు చేసి రిపోర్టులను జాగ్రత్తగా భద్ర పరచేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రతి ఎన్యుమరేటర్ కు తన బ్లాక్ పరిధి ఎక్కడి నుండి ఎక్కడ వరకు ఉందో స్పష్టంగా తెలుసుకోవాలని అందుకు పంచాయతీ సెక్రటరీలు, మున్సిపల్ వార్డు అధికారులు బాధ్యత తీసుకొని ఎన్యుమరేటర్లకు చూపించాలని ఆదేశించారు. కొత్తకోట మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, మదనాపూర్ మండలం ప్రత్యేక అధికారి మల్లికార్జున్, తహసిల్దార్ ఎంపీడీఓ ప్రసన్నకుమారి, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**- కలెక్టర్ సిక్త పట్నాయక్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ 15 అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్,ఏవో జయసుధ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు విస్తృత ఏర్పాట్లు

**- రేపటి నుండి సర్వే నిర్వహణ, ఇండ్ల జాబితా తయారీ**

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ( సామాజిక,ఆర్థిక,విద్యా,రాజకీయ,కుల సర్వే) నిర్వహించటానికి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశం లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గురించి వివరించారు. ఈ నెల 6 నుండి ఇంటింటికీ ఎన్యూమ రేటర్ లు వెళ్లి మొదటి దశలో ఇండ్ల జాబితా తయారు చేస్తారని తెలిపారు. ఇండ్ల జాబితా తయారీ లో ఇంటి అడ్రస్,కుటుంబ యజమాని పేరు వివరాలు సేకరిస్తారని,ప్రతి ఇంటికి స్టికర్ అంటిస్తారని తెలిపారు. సర్వే నిర్వహణకు జిల్లాలో 2253 ఎన్యూమరేషన్ బ్లాక్ లుగా ఏర్పాటు చేసినట్లు సరాసరి,150 ఇండ్లను ఒక బ్లాక్ గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 150 నుండి 175 వరకు ఇండ్లను ఒక బ్లాక్ గా తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో సర్వే నిర్వహణకు జిల్లాలో 1880 మంది ఎన్యూమరేటర్ లను నియమించినట్లు కలెక్టర్ వెల్లడించారు.ఒక్కొక్క బ్లాక్ కు ఒక ఎన్యూమరేటర్ ,పది బ్లాక్ లకు ఒక సూపర్ వైజర్ చొప్పున నియమించి నట్లు తెలిపారు. ఎన్యూమరేటర్ లుగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్ వాడి టీచర్ లు,పంచాయతీ కార్యదర్శులు,రెవెన్యూ,వివిధ శాఖల సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.నవంబర్ 4,5 తేదీల్లో ఎన్యూమరేటర్ లకు మండలం, మున్సిపాలిటీలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు,సర్వే నిర్వహణపై అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాల కు హాజరై మధ్యాహ్నం నుండి సర్వే నిర్వహిస్తారని,సెలవు రోజుల్లో పూర్తిగా నిర్వహిస్తారని, మిగతా సిబ్బంది ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. ఈ నెల 6 నుండి మొదట ఇండ్ల జాబితా తయారీ ఇంటి యజమాని,ఇంటి అడ్రస్ వివరాలు తీసుకుని ఇంటికి సర్వే స్టికర్ అతికించడం జరుగుతుందని అన్నారు.ఇండ్ల జాబితా తయారీ తర్వాత తర్వాత పూర్తి వివరాలతో 75 అంశాల్లో వివరాలు సేకరిస్తారని తెలిపారు.ఈ సర్వే ను 10 నుండి 15 రోజుల్లో పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు.సర్వే కు వచ్చినప్పుడు ఇంటి యజమాని కుటుంబ సభ్యులు ఆధార్ కార్డు,రేషన్ కార్డ్ వివరాలు దగ్గర సిద్ధంగా ఉంచుకోవాలని,సర్వే సిబ్బందికి తగిన సమాచారం అందించి సహకరించాలని తెలిపారు. సర్వే ఆధారంగా భవిష్యత్తులో ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు ఉపయోగ పడుతుందని అన్నారు. సర్వే సమాచారం సేకరించి పోర్టల్ లో డేటా ఎంట్రీ చేయడం జరుగుతుందని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ప్రజా ప్రతినిధులు,మీడియా విస్తృతంగా ప్రజలకు అవగాహన కలిగించాలని అన్నారు. 18 సంవత్సరం లు నిండిన వారు ఓటర్ గా నమోదు చేసుకోవాలి. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనవరి ఒకటి 2025 నాటికి 18 సంవత్సరం లు నిండిన యువత ఓటర్ గా ఫారం 6 ద్వారా ఈ నెల 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఎల్.ఆర్.ఎస్.దరఖాస్తుల పరిష్కారం గతంలో దరఖాస్తు చేసుకున్న ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.98 వేల 220 దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు 17 వేల దరఖాస్తులు పరిష్కరించి నట్లు తెలిపారు. ఇందులో గ్రామ పంచాయతీ లకు సంబంధించి 8190, మున్సిపాలిటీ లలో 55199, మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో 34831 దరఖాస్తులు ఉన్నట్లు తెలిపారు. ఇంటి యజమానులు ఎల్.ఆర్.ఎస్.పరిష్కారం కు ముందుకు రావాలని తెలిపారు. ఈ పత్రికా విలేకరుల సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దు -ఎస్పీ డి.జానకి




**పాలమూరు మేజర్ న్యూస్ :** రైతులు రోడ్లపై ధాన్యాన్ని పోయవొద్దని ఎస్పీ డి జానకి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రహదారుల పైన ధాన్యం కుప్పలు పోసి నల్ల కవర్ కప్పడం వల్ల వాహనదారులకు ధాన్యం కుప్ప కనపడక కుప్పలకు ఢీకొని చనిపోతున్నారని ప్రకటన లో ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు,మోటార్ సైకిల్ నడిపే వారికి రాత్రి సమయాలలో అది గమనించక చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని బావి దగ్గర,ఇండ్ల వద్ద,లేదా వరి కొనుగోలు కేంద్రాల వద్ద పోయడానికి ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్లపై నిర్లక్ష్యంగా పోసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## గుట్కా ప్యాకెట్ల పట్టివేత: ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం సత్యనారాయణ ఎక్స్ రోడ్ లోని సి. సురేష్ కి చెందిన కిరాణా షాప్ లో ప్రభుత్వ నిషేధిత అంబర్, జర్ద గుట్కా ప్యాకెట్ల నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతుండగా పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 7800/- రూ. విలువగల గుట్కా ప్యాకెట్లను పట్టుకుని పోలీస్ స్టేషన్కు తరలించి సురేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను నిల్వ ఉంచిన, అమ్మిన, రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## లింగంపల్లిలో సీసిఐ కేంద్రం ప్రారంభం



**మఖ్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లింగంపల్లి వద్ద సోమవారం పత్తి కొనుగోలు కేంద్రం సిసిఐ సెంటర్ ను ప్రారంభించినట్లు మార్కెట్ సెక్రటరీ చంద్రశేఖర్ తెలిపారు. పత్తి క్వింటాల్ ధర 7,521 రూపాయలు ఉందని, తేమశాతం 8 నుంచి 12 ఉండేలాగా రైతులు చూసుకోవాలని సూచించారు.మక్తల్ నియోజవర్గ పరిధిలో ఇప్పటికే గుడిగండ్ల, తిప్రాస్ పల్లి వద్ద పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, తాజాగా లింగంపల్లి వద్ద సైతం సీసీఐ సెంటర్ అందుబాటులో వచ్చిందని, రైతులు తక్కువ రేటుకు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకోవద్దని, సీసీఐ సెంటర్ లోనే మద్దతు ధర విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి, సిసి అధికారి రవి, నేతలు మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హన్మంతు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, శివరాంరెడ్డి, సీతారామారావు, వెంకట్రాములు, కల్లూరి రవికుమార్, రాము, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు చేప పిల్లల పంపిణి కార్యక్రమం పాల్గొననున్న కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎ తిరుపతి రెడ్డి



**మద్దూరు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండలంలో కొత్తపల్లి మద్దూరు గుండుమాల్ గ్రామాల్లో తేదీ 5.11.2024 ఉదయం 11గంటల నుంచి 80-100%ఎఎ% సైజు గల చేప పిల్లలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఇట్టి కార్యక్రమనికి, కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఏ తిరుపతిరెడ్డి, కొడంగల్ డెవలప్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి, పాల్గొంటారన్నారు, అదేవిధంగా, అదికారులు,ప్రజాప్రతినిధులు వీరితో పాటు, గ్రామల్లో ఉన్న మత్స్య శాఖ అధ్యక్షులు,మత్స్యకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా సోమవారాము జిల్లా మత్స్యశాఖ అధికారి రహేమన్ తెలిపారు.

## మహబూబ్నగర్ జిల్లా మాస్టి కుల హక్కుల పోరాట సమితి కమిటీ ఎన్నిక



**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా మాష్టి కుల హక్కుల పోరాట సమితి నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా ఫకీరయ్య రాజు ఎన్నికయ్యారు. సోమవారం మహబూబ్నగర్ పట్టణంలోని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో జరిగిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, సహాయకర్యదర్శులు-వెంకటేష్, 0లక్షమయ్య, చిరంజీవి, రాజు, రాములు, కోశాధికారిగా డాక్టర్ శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాస్టి కుల సమస్యలు, హక్కులపై పనిచేయాలని తీర్మానించుకున్నారు. కార్యక్రమంలో వెంకటయ్య, వెంకటేష్, భూపాల్, పాల్గొన్నారు.

## అండర్ 14 మహిళ విభాగంలిఅథ్లెటిక్స్ పోటీలకు క్రీడాకారిణి ఎంపిక




**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్:** ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు అల్లీపూర్ గ్రామనికి చెందిన క్రీడాకారిణి %ు%. నందిని ఎంపికైంది.సోమవారం వనపర్తి జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్ - 14 బాలికల విభాగంలో %ు%. నందిని 200మీటర్స్ %డ 4ఐ100వీ% రిలే పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించడం జరిగింది.నవంబర్ 5న మహబూబ్ నగర్ జిల్లాలోని డిఎస్ఏ మైదానంలో జరగబోయే ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు.ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక అవడంపై తల్లిదండ్రులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని వారు కోరారు.

# సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి...!! - జిల్లా ఎస్పీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా సోమవారం వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి మొత్తం 08 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ,ఎస్ఐ లకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. భూములకు సంబంధించి గొడవలు పెట్టుకోరాదు అని అందరూ సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కోరారు. అధికారులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి



**నారాయణ పేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన పంటలన్నిటికీ స్వామినాథన్ సిఫారసుల ప్రకారం గిట్టుబాటు ధరలు నిర్ణయించి మద్దతు ధరల తో పాటు ప్రభుత్వం బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండుతో సోమవారం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మున్సిపల్ పార్క్ ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ఏవో జయసుధ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం అందజేశారు ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన యాదగిరి కార్యదర్శి టి యూసి ఐ బి నర్సింహ లు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ పంటలన్నిటికీ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రతిపాదికన కనీసం మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వమే విస్తృతంగా కొనుగోలు కేంద్రాల ద్వారా వేగవంతంగా కొనుగోలు చేయాలి ప్రభుత్వం వరి సన్నారకం మాత్రమే బోనస్ ప్రకటించి మిగతా పంటలు పండించిన రైతులను విస్మరించడం సరికాదన్నారు. ప్రభుత్వ ప్రకటించిన అన్ని రకాల వరి, పత్తి, కంది, వేరుశనగ, మినుము, మొక్క జొన్న, చెరుకు,బోనస్ ఇవ్వాలన్నారు. పత్తి కొనుగోలు కేంద్రంలో సిసిఐ ఆఫీసర్స్ తేమ పేరుతో రైతులను వాపాస్ పంపడం జరుగుతుందన్నారు దీని కారణంగా వ్యాపారులకు పరోక్షంగా సహకరించి లాభాలు కట్ట పెడుతున్నారు తేమశాతాన్ని 10 నుండి 20% వరకు ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఇవ్వవలసిన రైతు భరోసాను ప్రభుత్వం ఎగ్గొట్టకుండా ఖరీఫ్ రబీ 2 పంటలు కలిపి 15వేల రూపాయలు రైతు ఖాతాలలో జమ చేయాలన్నారు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ జిల్లాలో మొత్తం రైతులు 99 వేల 837 మంది రైతులకు గాను 59, 839 మంది రైతులకు మాత్రమే మాఫీ చేశారు మిగతా దాదాపు 40వేల రైతులకు రుణమాఫీ చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా వారిని వంచించడం, మోసగించడం సరికాదన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగోదు రైతు ఏడ్చిన రాజ్యం బాగోదు కాంగ్రెస్ ప్రభుత్వము రైతు నిర్లక్ష్య వైఖరి విడనాడి హామీల నిలబెట్టుకోవాలన్నారు లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతి భవిష్యత్తులో తమకు పడుతుందని హెచ్చరించారు కార్యక్రమంలో అన్ని సంఘల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లల అభివృద్ధిలో కీలక పాత్ర ఉపాధ్యాయుడిదే



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల అభివృద్ధి ఆ ఉపాధ్యాయుల పైనే ఉందని ప్ర ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి అన్నారు.ఒక ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుడు విస్తృత శ్రేణి వైకల్యాలు, ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులతో పని చేస్తారని అన్నారు.వైకల్యాలున్న విద్యార్థులకు అభ్యాస అడ్డంకులను అధిగమించడానికి విద్యా, సామాజిక, భావోద్వేగ విజయాన్ని సాధించడంలో సహాయపడటానికి ప్రత్యేక బోధన మద్దతును అందించడం వారి ప్రాథమిక పాత్ర. ఉంటుందని అన్నారు.ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు విద్యార్థుల వ్యక్తిగత అవసరాలను అంచనా వేస్తారు, తగిన విద్యా ప్రణాళికలను అభివృద్ధి చేస్తారు. ప్రతి విద్యార్థి యొక్క ప్రత్యేక అభ్యాస లక్ష్యాలను చేరుకోవడానికి సమర్థవంతమైన బోధనా వ్యూహాలు,వసతిని అమలు చేస్తారనీ అన్నారు. నారాయణపేట జిల్లాలో నూతనంగా విధుల్లో చేరుతున్న ప్రత్యేక విద్య ఉపాధ్యాయులను ఉదేశిస్తూ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ వృత్తిపరమైన అభివృద్ధి ,నిరంతర అభ్యసం ప్రత్యేక విద్యకు సంబంధించిన ఉత్తమ అభ్యాసాలు, పరిశోధన-ఆధారిత జోక్యాలు, చట్టపరమైన అవసరాల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు కొనసాగుతున్న వృత్తిపరమైన అభివృద్ధి, శిక్షణలో పాల్గొంటారన్నారు వర్క్షాప్లు, సమావేశాలు ,సెమినార్లలో పాల్గొంటారనీ, అధునాతన డిగ్రీలు లేదా ధృవపత్రాలను అనుసరిస్తారన్నారు . నైపుణ్యం వనరులను పంచుకోవడానికి సహోద్యోగులతోసహకరిస్తారన్నారు ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు తమ బోధనా పద్ధతులను మెరుగుపరచడానికి, వైకల్యాలున్న విద్యార్థుల విభిన్న అవసరాలకు మద్దతు ఇవ్వడానికి నిరంతరం కృషి చేస్తారు అని అన్నారు. నియామకం కాబడిన నూతన ప్రత్యేక విద్య ఉపాధ్యాయులకు సంఘం పక్షాన శుభాకాంక్షలు తెలిపారు.వృత్తిపరంగా వాళ్లకు అవసరమయ్యే అప్లికేషన్స్ తో కూడిన ఫైల్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఎం ఓ రాజేందర్ కుమార్, ఎస్ ఓ శ్రీనివాస్, యాదయ్య శెట్టి, నారాయణ పేట, దామర గిద్ద మండలం ల అధ్యక్షులు రఘువీర్, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# పాల శీతలీకరణ విజయ డైరీ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన దొడ్ల నర్సయ్య యాదవ్.



**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** అచ్చంపేట పాల శీతలీకరణ కేంద్రం కార్యాలయంలో సోమవారం దొడ్ల నరసయ్య యాదవ్ పదవి బాధ్యతలు చేపట్టారు. పాలసీత లేఖరణ విజయ డైరీ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన దొడ్ల నరసయ్య యాదవ్ ను కార్యాలయ అధికారి సిబ్బంది ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా చైర్మన్ నరసయ్య యాదవ్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తానని అన్నారు.తనపై నమ్మకంతో విజయ డైరీ చైర్మన్ గా నియమించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.విజయ డైరీ పాల ఉత్పత్తి మరియు రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తానని హామీ ఇస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శేష వాహనంపై ఊరేగిన వెంకటేశ్వరుడు





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరుడు శేష వాహనంపై ఊరేగారు.స్వామివారి ప్రధానాలయంలో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరుడి ఉత్సవ విగ్రహాలను రంగురంగుల పూలతో అలంకరించిన పల్లకిలో ఉంచి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ప్రధానాలయం నుంచి కొండపై గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వరకు పల్లకి సేవ కొనసాగింది.శేష వాహనంపై మాడవీధులలో ఊరేగిన వెంకటేశ్వరడిని భక్తులు కన్నులారా వీక్షించి పునీతులయ్యారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు భాస్కర చారి, కమలాకర్, దేవస్థాన మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, భక్తులు బత్తుల బాలరాజ్, ప్రదీప్ రెడ్డి, గజ్జి బాలరాజ్, భోగం భాస్కర్ తదితరులు ఉన్నారు.

## మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం



**కొత్తకోట మేజర్ న్యూస్ :** పార్టీలకతీతంగా మాదిగ యువతీ యువకులు మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని కొమ్ము చెన్నకేశవులు మాదిగ జిల్లా దండోరా అధ్యక్షులు, గంధం గట్టన్న మాదిగ రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాదిగ నాయకులు మాట్లాడుతూ నవంబర్ 7న నిర్వహించనున్న బహిరంగ సభకు మాదిగలు, మాదిగ ఉపకులాలకు చెందిన యువతి, యువకులు, వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న మాదిగ సోదరులు, మాదిగ ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు. సోమవారం కొత్తకోట పట్టణంలోని ఎస్సీ కాలనీలో జరిగిన సన్నాహక సమావేశంలో చెన్నకేశవులు, గట్టాన్నలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేసి, మాలలపక్షపాతిగా మారిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనువిప్పు కలిగే విధంగా చేయాలని కోరారు. వర్గీకరణను తక్షణమే అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా చెప్పి, మాట మార్చి, వర్గీకరణను అమలు చేయకుండానే, ఉద్యోగాల భర్తీ చేస్తూ మాదిగలకు తీరని ద్రోహం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి తీరును తన సొంత జిల్లాలోనే ఎండగట్టాలని సంకల్పించిన మందకృష్ణ మాదిగకు మద్దతు తెలుపుతూ, వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జే.యం మిషెక్, కిరణ్, నవీన్, నాగరాజు, శాస్త్రి కాలని యువకులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) 30, 30(ఎ)7 పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది వనపర్తి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## జిల్లా డిస్కస్ త్రోలో శాంతికి మొదటి బహుమతి.



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల పరిధిలోని పోమాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో10,వ,తరగతి చదువుతున్న శాంతికి డిస్కస్ త్రోలో,అండర్ 17 విభాగంలో మహబూబ్ నగర్ జిల్లాస్థాయి క్రీడల్లో మొదటి బహుమతి సాధించింది.రేపు జరగబోయే ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ లోను పాల్గొననుంది.విద్యార్థి శాంతిని ప్రధాన ఉపాధ్యాయులు వెంకట్ రాములు వ్యాయామ ఉపాధ్యాయులు ఖాజామైనుద్దీన్,గ్రామ నాయకులు అభినందించారు.

## హాకీ క్రీడాకారులకు హాకీ స్టిక్స్ షూ అందజేసిన అడ్వకేట్ అశోక్ గౌడ్



**పాలమూరు మేజర్ న్యూస్ :** నేటి నుంచి ఏడవ తేదీ వరకు రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటున్న హాకీ క్రీడాకారులకు అడ్వకేట్ అశోక్ గౌడు హాకీ స్టిక్స్,షూ అందజేశారు. వనపర్తి జిల్లా మదనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బాలుర వి భాగంలో 9వ తరగతి శంకర్ బాలికల విభాగంలో 8వ తరగతి కి చెందిన వైశాలి రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనబోతున్నారు. రాష్ట్రస్థాయిలోని ప్రతిభ చారి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు తోడ్పాటు అందిస్తానని అశోక్ గౌడ్ తెలిపారు.

## దొంగతనం కేసులో వ్యక్తిని రిమాండ్ కు తరలింపు

**నర్వా మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని లంకాల గ్రామంలో గొర్రెలను మేకలను దొంగిలించిన కేసులో వ్యక్తిని రిమాండ్ కు తరలించడం జరిగిందని నర్వ ఎస్సై కురుమయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై కుర్మయ్య తెలిపిన వివరాల ప్రకారం నర్వ మండల పరిధిలోని లంకాల గ్రామానికి చెందిన యాదయ్య అలియాస్ వెంకటయ్య అనే వ్యక్తి (28) నర్వ మండల చుట్టుపక్కల గ్రామాలలోని గొర్రెల మందలో దొంగతనాలు చేశాడు, అదే మాదిరి దసరా పండగ ముందర నర్వ మండల కేంద్రానికి చెందిన కుర్వ ఎల్లప్ప గొర్రెల మందలో నుంచి రాత్రి వేళలో ఒక్క గొర్రె పొటేలును, బైకుపై ఎత్తుకెళ్లి సంతలో విక్రయించారని బాధ్యతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి, నిందితున్ని, అతని బైక్ ను ఆదివారం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం, కోర్టుకు తరలించడం జరిగిందని ఎస్ఐ సి కురుమయ్య తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

### - టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ వెంకట్




**పాలమూరు మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల బిడ్డలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ వెంకటేష్ పిలుపునిచ్చారు. 2024 డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు టీఎస్ యుటిఎఫ్ (తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరషన్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సర్వీస్ రూల్స్, లీవ్ రూల్స్ అంశాలపై ఆయన బోధించారు. ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకుంటేనే అందరికీ విద్య,ఉద్యోగం లక్ష్యం నెరవేరుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టీఎస్ యుటిఎఫ్ పోరాడుతుందన్నారు. హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా భావించి, సామాజిక స్పృహతో పనిచేసే ఏకైక సంఘంగా గుర్తింపు తెచ్చుకుందన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు శాస్త్రీయమైన విద్యను అందించడం లో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, సీనియర్ నాయకులు ఎన్ కిష్టయ్య, ఉపాధ్యక్షులు ఆర్ నర్సింలు,పి ఉమాదేవి, కోశాధికారి వి భాస్కర్, నాయకులు వేణుగోపాల్, ఎం. శ్రీనివాసులు,హేమంత్ కుమార్, శివరాజ్,వివిధ మండలాల బాధ్యులు జయంతి, రమేష్,అయూబ్, నూతన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

### - సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.పురుషోత్తం రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ వనపర్తి రూరల్ మండల సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సంద వెంకటేష్ అధ్యక్షత నిర్వహించడం జరిగింది. సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచుల సంఘ మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం వనపర్తి రూరల్ మాండలంలో ముమ్మరంగా సబ్యత్వ నమోదు కొనసాగుతోందని బీజేపీ జిల్లా పార్టీ నిర్దేశించిన లక్ష్యం మేరకు మండలంలో 5000 సభ్యత్వాలు నమోదు చేయించి వనపర్తి నియోజకవర్గంలోనే వనపర్తి రూరల్ మండలం మొదటి స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. మండల జిల్లా కమిటీలలో బాధ్యతలు ఆశించే ప్రతి నాయకుడు 100 మందిని సభ్యులుగా చేయించి క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలనే నిబంధన మేరకు మండలంలో ఇప్పటిదాకా 35 మంది నాయకులు 100 సభ్యత్వాలు పూర్తి చేయించి క్రియాశీలక సభ్యత్వానికి అర్హులు అయ్యారని,మండలంలో 40 పోలింగ్ బూత్ లకు గాను ఇంకా 3000 సభ్యత్వాలు మరియు అధిక సంఖ్యలో క్రియాశీలక సభ్యులు నమోదు అయ్యేవిధంగా సబ్యత్వ గడువు నవంబర్ 15 తేదీ వరకు సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు రామన్నగారి వేంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి%ు%మండల ఇంచార్జీ పెద్దిరాజు మాండల అధ్యక్షులు సంద వెంకటేష్,ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్ జైపాల్ రెడ్డి నాయకులు లక్ష్మీకాంత రెడ్డి,కోమారి అంజి, కందూరి చిన్నయ్య, సత్యనారాయణ రావు ,మహేష్,తిరుమలేష్,అంజి,కావలి అంజి తదితరులు పాల్గొన్నారు.

## మార్మోగిన నాభిశిల ప్రతిష్టాపన వార్షికోత్సవ పూజలు

### - అమరచింతలో 10 బొడ్రాయిల దగ్గర విశిష్ట పూజలు.



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో ప్రతిష్టించిన పది బొడ్రాయిల దగ్గర సోమవారం ప్రథమ వార్షికోత్సవ మహా పూజలను బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కమిటీ నిర్వాహకులు అంగరంగ వైభవంగా పూజలను నిర్వహించారు. అమరచింత పట్టణంలోని నడిబొడ్డున ఉన్న మహంకాల వీధిలోని శివ చౌడేశ్వరి ఆలయ సమీపంలో ప్రతిష్టించిన నాభిశిల(బొడ్రాయి) దగ్గర వేద బ్రాహ్మణులు సాకేత్ ఆచారి బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ శివ చౌడేశ్వరి ఆలయంలో మండాపరాధన, హోమం పూజలలో చైర్పర్సన్ వి. మంగమ్మ నాగభూషణం గౌడ్, క్యామ రాధా శ్రీనివాసులు, మ్యాడం కృష్ణయ్య దంపతులు, తోకలు గణేష్ దంపతులందరూ కూర్చొని మహా పూజలను నిర్వహించారు. వేద పండితుల మంత్రాక్షరాలతో పట్టణంలో మార్మోగేటట్లు బొడ్రాయి మహోత్సవ పూజలను నిర్వహించారు. పట్టణంలోని శ్రీ శ్రీ శివ చౌడేశ్వరి ఆలయం, బీసీ కాలనీ, శివాజీ నగర్, రాంనగర్, సవరమ్మ దేవాలయం, సుభాష్ నగర్, తహసిల్దార్ కార్యాలయం, శ్రీకృష్ణ నగర్, అమరచింత తాండ లో ప్రతిష్టించిన బొడ్రాయి ల దగ్గర వేద పండితుల ఆధ్వర్యంలో పూజలను నిర్వహించారు. పట్టణంలోని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని 10 బొడ్రాయిల దగ్గర జరిగిన ప్రథమ వార్షికోత్సవ పూజలలో పాల్గొన్నారు. శ్రీ శివ చౌడేశ్వరి ఆలయ ధర్మకర్త మహంకాళి శ్రీనివాసులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన ప్రసాదం కావించారు. అలాగే బీసీ కాలనీలో క్యామ శ్రీనివాసులు, రామకృష్ణ ల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన ప్రసాదం కావించారు, ఈ కార్యక్రమంలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర రెడ్డి, తాటికొండ రమేష్, కొంగరి కృష్ణమూర్తి, కొట్టం విష్ణువర్ధన్ రెడ్డి, రామ్మూర్తి, కుమ్మరి శ్రీనివాసులు, చాకలి నరసింహ, పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..

### - జనసేన పార్టీ వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు



**వనపర్తి టౌన్, నేడు న్యూస్ :** ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే కాంగ్రెస్ మెనిఫెస్టో 6 గ్యారంటీల పూర్తిగా అమలు చేస్తామని ప్రజలను నమ్మబలికి, రేవంత్ సర్కార్ అధికారం చేపట్టి 300 రోజులకు పైగా గడిచి ఏడాది కావొస్తున్నా ప్రధాన హామీల అమలు జాడలేదని జనసేన పార్టీ వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జనసేన పార్టీ వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసలు ఈ ఏడాది రైతు భరోసా పథకం అమలు చేస్తారా లేదా అనేది ప్రజలకు వివరించాలని ఏడాదికి రెండు సీజన్లకు కలిపి 15 వేలు రైతులకు , కౌలుదారులకు అందిస్తామన్న ప్రభుత్వం నేడు ఖరీఫ్ సీజన్ ముగిసి శీతాకాలం ఆరంభమైనా కూడా ఒక్కపైసా రైతు ఖాతాల్లో పెట్టుబడి సాయం అందించలేదని ప్రశ్నిస్తూ, వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న 12 వేలు ఇక దేవుడికే తెలియాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలక్షన్ వేళ వ్యవసాయ కూలీల, పేద మధ్యతరగతి రైతుల ఓట్లను హామీల ప్రకటనలతో వాడుకొని నేడు కాలయాపన చేస్తున్నారని తక్షణమే రెండు సీజన్లకు కలిపి అమౌంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రుణమాఫీ అందనివారికి 2 లక్షలు జమచేసి దాని ప్రక్రియ పూర్తిచేయలన్నారు. ప్రతి నెల నెల మహిళలకు అందిస్తామన్న మహాలక్ష్మి పథకం 2,500 ఇవ్వకుంటే కాంగ్రెస్ నాయకులకు త్వరలో మహిళల చేతిలో అవమానాలు తప్పవనీ సూచించారు. చేయుత పథకం ఆశతో ఓటు వేసిన వికలాంగులు 6 వేలు ఎప్పుడు అందిస్తారని నిలదీస్తున్నారనీ వృద్ధులు 4 వేలు అందకపోవడంతో నమ్మకం కోల్పొయారని తెలిపారు. ఎలక్షన్ హామీలు కొండంత ఏడాది కావొస్తున్నా అమలైంది గోరంత అనీ ప్రజలలో అసహనం, వ్యతిరేకతను స్థానిక ఎన్నికల్లో చూస్తారని, ప్రధాన హామీల అమలు చేయకుండా ఓటు అడగటానికి ఇంటి ముందుకు వెళ్ళే పరిస్థితి కాంగ్రెస్ నాయకులకు ఉండదని పేర్కొన్నారు.

## జిల్లా స్థాయిలో సత్తా చాటిన మాగనూరు విద్యార్థులు



**మాగనూరు మేజర్ న్యూస్ :** నారాయణపేట లో జరిగిన ఎస్ జి ఎఫ్ అథ్లెటిక్స్ పోటీలో మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిహారిక 9వ తరగతి లాంగ్ జంప్ లో మొదటి స్థానం, శ్రావణి 9వ తరగతి డిస్కస్త్రో లో మొదటి స్థానం, రాకేష్ పదవ తరగతి హై జంప్ లో జిల్లా మొదటి స్థానం శివ 9వ తరగతి హై జంప్ లోజిల్లా మొదటి స్థానం సాధించారు. మంగళవారం మహబూబ్ నగర్ లొ జరిగే జోనల్ స్థాయి క్రీడల్లో నారాయణపేట జిల్లా తరఫున ఆడుతున్నారు అని రాకేష్ శర్మ ఫిజికల్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఎంపికపై ఎంఈఓ మురళీధర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.

## రైతు సోదరులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : పిఏసిఎస్ ఛైర్మన్ వెంకటరామిరెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** నారాయణపేట శాసనసభ్యురాలు చిట్టెంపర్ణిక రెడ్డి ఆదేశానుసారం మండలంలోని కిష్టాపూర్ కొండాపూర్ హనుమాన్ పల్లి గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి చిట్టెం మాధవ రెడ్డి గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అఖిలపక్ష నాయకులు రైతులు మహిళా గ్రూపు సభ్యులు పాల్గొనడం జరిగినది.

## సదర్ ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం



**దామర్ గిద్ద మేజర్ న్యూస్ :** దామర్ గిద్ద మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని జీఓ జారీ చేసినందుకు గాను,అఖిల భారత యాదవ సంఘం తరుపున పెద్ద ఎత్తున యాదవులంతా కలిసి సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్య కర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు



**జడ్చర్ల మేజర్ న్యూస్:** మల్లెబోయిన్ పల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని చైర్మెన్ పడాల మల్లేష్ సోమవారం ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సన్నాలకు ప్రభుత్వం క్వింటాలుకు ఐదు వందలు బోనస్ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి సదాద్ అలీ, మాజీ సర్పంచులు బుర్ల వెంకటయ్య, గూళ్ల సత్యయ్య, మాజీ చైర్మెన్ దశరత్ రెడ్డి, వైస్ చైర్మెన్ హనుమంత్ రెడ్డి, డైరెక్టర్ తిరుపతయ్య, నర్సిములు, శంకర్ బాబు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** పెండింగ్ బిల్లులు చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ధర్నాకు వెళ్లడం వలన శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని ముందస్తుగా నవాబుపేట్ మండలంలోని బీఆర్ఎస్ నాయకులు అరెస్టు చేసి సొంత పూచికత్తు పైన విడుదల చేసినట్లు ఎస్సై విక్రమ్ ఒక ప్రకటనలో తెలిపారు,అరెస్ట్ నాయకులలో,మాజీ ఎంపీపీ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్,మెండేఅంజయ్య తదితరులు ఉన్నారు.

## అమరచింత పాఠశాలకు లక్ష రూపాయలు విరాళం



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి రిటైర్డ్ ఆడిటర్ ఏపూరి శ్రీనివాసులు లక్ష రూపాయల విరాళంను మండల విద్యాధికారి భాస్కర్ సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి లకు అందజేశారు. సోమవారం అమరచింత మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి రిటైర్డ్ ఆడిటర్ ఏపూరి శ్రీనివాసులు అమరచింతలో విద్యాభ్యాసం చేశారు. పాఠశాల అభివృద్ధికై తన వంతుగా లక్ష రూపాయలను విరాళంగా సమర్పిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఈ డబ్బులను ఖర్చు చేయాలని శ్రీనివాసులు ఉపాధ్యాయ బృందానికి కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దోమ శ్రీనివాసులు, వీణాచారి, అగ్రిప్ప, వరలక్ష్మి, వైదూర్యమ్మ, అనురాధ, చంద్రశేఖర్, రాధిక, వెంకట కృష్ణయ్య, బాలరాజు, సునీత, కమల కవిత, రవికుమార్, మంజులత, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెల్టూరు శ్రీ సిద్ధి రామలింగేశ్వర స్వామి ఆలయానికి వెండి నాగపడగా బహూకరణ



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం వెల్టూరు శ్రీ సిద్ధి రామలింగేశ్వర ఆలయానికి గ్రామానికి చెందిన నలుగురు శివ భక్తులు భక్తులు వెండి నాగ పడగ ను అందజేశారు.. శివయ్య ఆశీస్సులతో వెల్టూరు గ్రామ ప్రజలందరిపై ఉండాలని గ్రామస్తులు అన్ని రంగాల్లో విజయం సాధించాలని వారు కోరారు సాంబ యాదయ్య లింగమూర్తి అద్దాల సాయిలు చింతల అశోక్ లు స్వామి వారికి వెండి నాగపడగ ను అందజేశారు.

# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవు

**- రౌడీ షీటర్లు,సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఏర్పాటు చేయాలి**

**- వనపర్తి రూరల్ పోలీస్టేషన్ ను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ, రావుల గిరిధర్**



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా పరిధిలోని వనపర్తి రూరల్ పోలీస్టేషన్ ను సోమవారం వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్ ,మెన్ బ్యారెక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించి, పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, ఏ ఏ ప్రాంతాలలో నేరాలు, ఎక్కువగా జరుగుతున్నాయి, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను రూరల్ పోలీస్ స్టేషన్ 2 వ ఎస్సై,బాలయ్య ను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధికారులు,సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను,ఫైళ్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ,ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. విధుల పట్ల అంకితభావం ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యతని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. వనపర్తి మండలంలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని పేర్కొన్నారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేలా చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించేటట్లు ఆయా సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు.సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో ప్రజలకు విపిఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగిస్తే అట్టి వారిపై ఉక్కుపాదం మోపాలని అన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి

**- న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజని**




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** చట్టాల అవగాహనతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతోపాటు పిల్లలు విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మైనర్ పిల్లలు వాహనాలను నడపడం చట్టరీత్యా నేరం, వాహనాదారులకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. త్రిబుల్ రైడింగ్ పాల్పడితే శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు. మైనర్ పిల్లలపై లైంగిక దాడులకు పాల్పడితే పోక్సో చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయన్నారు. బాల కార్మికుల చేత పనులు చేయించడం చట్ట వ్యతిరేకమన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక టెక్నాలజీతో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి అన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు అమలు అవుతున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. లోకదాలత్ సేవలకు టోల్ ఫ్రీ నెంబర్. 15100 సంప్రదించాలన్నారు. లోక్ అదాలత్ లో ఇరువర్గాల కక్షదారులకు రాజి మార్గం ద్వారా సెటిల్మెంట్ చేయడం జరిగింది. అప్పీల్ చేసుకునే అవకాశం లేదన్నారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు సఖి లీగల్ కౌన్సిల్ దేగల కృష్ణయ్య మాట్లాడుతూ మహిళా సమస్యల పరిష్కారం కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకుంటే ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. న్యాయవాది నరేందర్ బాబు, వైస్ ప్రిన్సిపల్ లావణ్య, అధ్యాపకులు, విద్యార్థులు మరియు లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై వరి ధాన్యం పోసి వాహనదారుల ప్రాణాలు తీయకండి




**మదనాపురం మేజర్ న్యూస్ :** రైతులు వరి కోతలు ప్రారంభమయ్యాయి మదనాపురం మండలాల్లోని అన్ని గ్రామాల ప్రజలు సాధ్యమైనంత వరకు రోడ్లపై వరి ధాన్యాన్ని పోయవద్దు అని ఎస్సై శేఖర్ రెడ్డితెలిపారు. రోడ్లపై ధాన్యాన్ని పోసి నల్ల కవర్ కప్పడం వల్ల ధాన్యం కుప్ప కనపడక ధాన్యము కుప్పకు ఢీకొని చనిపోయిన సంఘటనలు ఎన్నో జరిగాయి. ఈ సందర్భంగా యస్. ఐ మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారు. బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా వరి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలి, నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోవడం జరుగుతుంది. రోడ్లపై ధాన్యం పోయవద్దని గ్రామ పెద్దలు కూడా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

## బి ఆర్ ఎస్ నాయకులను అరెస్టు చేసి వ్యక్తిగత కూచికత్తు పై విడుదల చేసిన పోలీసులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలోని రైతు భరోసా ఇవ్వాలని ఈనెల 19న రాస్తా రోకో చేయగా..11మంది బి ఆర్ ఎస్ శ్రేణులపై కేసు నమోదచేసి అరెస్టు చేసి..వ్యక్తి గత పూచికత్తు పై విడుదల చేసిన పోలీసులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు ఈనెల 19న ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా లేదని చెప్పగా..రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశం మేరకు ఈనెల 19న మదనాపురం కూడలిలో సాయంత్రం 5గంటలకు రాస్తా రోకో నిర్వహించగా పోలీసులు 11మంది పై కేసు నమోదు చేయగా..ఈ రోజు ఎస్సై శేఖర్ రెడ్డి అరెస్టు చేసి వ్యక్తిగత పూచికత్తు పై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు కృష్ణయ్య యాదవ్ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బిట్లీ యాదగిరి మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు వంగూరు విజయేందర్ రెడ్డి కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా టౌన్ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ మాజీ సర్పంచ్ కురుమూర్తి అశోక్, నక్క సత్యం యాదవ్,మద్దెల శ్రీనివాసులు, వెంకటేష్ యాదవ్, శ్రీనివాసులు కొత్తపల్లి మాసన్న కొత్తపల్లి రమేష్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గన్నేపల్లి మనోజ్ కుమార్ మాజీ ఎంపిటిసి రామచందర్ సింగిల్ విండో డైరెక్టర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన పెద్దమందడి జిల్లా పరిషత్ విద్యార్థులు..

**- అభినందించిన ప్రధానోపాధ్యాయుడు శాంతన్న, పిడి మన్యం యాదవ్...**




**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకుఎంపికయ్యారు. సోమవారం జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు శాంతన్న ఫిజికల్ డైరెక్టర్ మన్నెం యాదవ్ విద్యార్థులను అభినందించారు.. అక్టోబర్ 29న వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి అండర్ 17 బాలురు మరియు బాలికల సెలక్షన్లలో పాల్గొని పెద్దమందడి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ప్రవళిక, 9వ తరగతి చదువుతున్న సోనీ మరియు సోమేశ్ లు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతన్న ఫిజికల్ డైరెక్టర్ మన్యం యాదవ్ తెలిపారు వీరిలో సోమేశ్ నవంబర్ 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో పాల్గొంటాడు ప్రవళిక మరియు సోనీ త్వరలో నిజామాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు ఎంపికైన విద్యార్థులను గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

### వరి ధాన్యాన్ని రోడ్లపై ఆరబోస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం - నవాబుపేట్ ఎస్సై విక్రమ్



నవాబుపేట్ మేజర్ న్యూస్ : నవాబుపేట్ మండల పరిధిలోని నిత్యం వాహనాలు తిరిగే రోడ్లపై ధాన్యాన్ని సూర్పిడిచేయడం,ఆరబోయడం వల్ల రాత్రి సమయాల్లో వాటిని గ్రహించలేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి,కాబట్టి రైతులెవ్వరు రోడ్డుపై వరి ధాన్యాన్ని ఆరబోసి ప్రమాదాలకు కారణం కారాదని,వరి కొనుగోలు కేంద్రాల దగ్గర వరి ధాన్యాన్ని ఆరబోసుకోవాలని,రోడ్డుపై ఆరబెట్టినా ధాన్యం కారణంగా ప్రమాదాలు జరిగి వాహనదారులు మరణించిన,గాయపడిన అట్టి యజమానిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై విక్రమ్ పేర్కొన్నారు.

### సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎన్యుమరేటర్లకు శిక్షణ



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సామాజిక ఆర్థిక విద్య,ఉపాధి,కుల సర్వే కు సంబంధించిన శిక్షణను పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు ప్రారంభించారు. ఎంపిక చేసిన 60 మంది ఎన్యూమరేటర్లకు రిసోర్స్ పర్సన్స్ శ్రీకాంత్, బాలరాజులు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటగా హౌస్ లిస్టింగ్, స్టిక్కర్ ను పూర్తి చేసిన తర్వాత సర్వేను ప్రారంభించారు, సర్వేలోని అంశాలను ప్రభుత్వం ఇచ్చిన మాడ్యూల్ అనుసరించి ఇచ్చిన కోడ్ రూపంలో సమాధానాలను పొందుపరచలని, ఇది కుటుంబం కేంద్రీకృతంగా జరిగే సమగ్ర ఇంటింటి సర్వేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం నోటు పుస్తకాలు పంపిణీ



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గోలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు ఇందిరా తన తండ్రి శ్రీ. శే. చంద్రప్ప జ్ఞాపకార్థం పాఠశాలలోని 70 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టేషనరి పరికరాలను పంపిణీ చేసింది. సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఇలాంటి చేయూత అందించడానికి ముందుకు వచ్చిన ఇందిరను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారులు పాల్గొన్నారు.

### ఆశాజ్యోతిని సన్మానించిన ఉపాధ్యాయ బృందం




**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కర్ని ప్రాథమిక పాఠశాలలో మూడు నెలలు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ గా తన వృత్తి ధర్మాన్ని నియమ,నిబద్ధతతో నిర్వర్తించిన ఆశాజ్యోతి ని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్ గాయత్రి, ఉపాధ్యాయులు మారుతి,వెంకటేష్,రమ్య,కల్పన తదితరులు.పాల్గొన్నారు.

# వడ్డెర రాజేశ్వరి కుటుంబానికి న్యాయం చేయాలి

**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్.ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్**

**- నిందితుడిని కఠినంగా శిక్షించాలి**

**- రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్**





గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్: గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని బిజ్వారం గ్రామంలో ఇటీవల అవమాన భారంతో పురుగుల మందు తాగి మృతి చెందిన మైనర్ బాలిక వడ్డెర రాజేశ్వరి కుటుంబానికి న్యాయం చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్.ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, రాష్ట్ర మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో పాటు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం బిజ్వారం గ్రామానికి చేరుకుని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గద్వాల పట్టణంలో మైనర్ బాలికను ప్రముఖ సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్ రెడ్డి తన ఇంట్లో పనిలో పెట్టుకుని కొన్ని రోజుల తర్వాత ఆ బాలికపై అక్రమంగా దొంగతనం కేసు మోపడంతో, ఈ ఘటన మొత్తం గద్వాల పట్టణంలో జరగగా మల్దకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు మైనర్ బాలికను ఇబ్బందులకు గురిచేసి వేధించడంతో అవమాన భారం తట్టుకోలేక పురుగుల మందు సేవించి, ఆత్మహత్యాయత్నం చేసుకున్న వడ్డే రాజేశ్వరి మృతికి కారణమైన సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్ రెడ్డిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు. మల్దకల్ పోలీస్ స్టేషన్ లో మైనర్ బాలికపై పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి, మైనర్ బాలిక కుటుంబాన్ని భయాందోళనకు గురిచేసి ప్రాణాలతో చెలగాటం ఆడుతూ నేరాలు చేసి తప్పించుకొని తిరుగుతున్న సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్ రెడ్డిని అలాగే మైనర్ బాలికను వేధించిన మల్దకల్ ఎస్సై ని అదుపులోకి తీసుకోకుండా పోలీసు వ్యవస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిందితులు ఎన్ని నేరాలు చేస్తున్నా, రాజకీయ పలుకుబడితో పోలీసులను తమ చేతిలో పెట్టుకుని, పేద వర్గాలపై కేసులు మోపి అన్యాయం చేస్తున్నారని తెలిపారు. నిష్పక్షపాతంగా విచారణ జరిపి మైనర్ బాలిక చావుకు కారకులైన బండ్ల రాజశేఖర్ రెడ్డిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి, వెంకట్రాములు, మల్దకల్, గట్టు, ధరూర్ మండలాల అధ్యక్షులు విష్ణు, బలరాం నాయుడు, గోవిందు, మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, నజుముల్లా, ఆంజనేయులు, నాయకులు అవనిశ్రీ, తిమ్మప్ప,సర్వేష్, గోపాల్, మల్దకల్, నాగరాజు, భూపతి, లక్ష్మన్న, జమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**- చట్టం ముందు అందరూ సమానులే**

**- మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేయాలి**

**- జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్**

**- గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**



**తెలకపల్లి మేజ న్యూస్ :** భారత రాజ్యాంగం ప్రకారం 14వ నిబంధన చట్టం ముందు అందరూ సమానులే అని ప్రతి ఒక్కరూ గ్రామాలలో నేటికి కొనసాగుతున్న మూఢనమ్మకాల నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పి రామేశ్వర్ అన్నారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో న్యాయ సలహాలు సైబర్ క్రైమ్ అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చట్టాన్ని అతిక్రమించరాదని సూచించారు. కొంతమంది యువకులు ఈ మధ్యకాలంలో కొన్ని మాదకద్రవ్యాలకు అలవాటు పడి ఇబ్బందులకు గురి అవుతున్నారని వాటి వల్ల సమాజంలో అశాంతి ఏర్పడి కుటుంబాలలో సమాజంలో గౌరవం తగ్గి శిక్షలకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యువత ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా కుటుంబ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విపరీతమైన మూఢనమ్మకాల వల్ల కుటుంబాలలో క్షణిక కావేశాలలో తప్పుడు నిర్ణయాల వల్ల కుటుంబాలలో ఇబ్బందులు జరుగుతున్నాయని ఇటీవల జరుగుతున్న కొన్ని నేరాలపై అవగాహన కల్పించారు. గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలు అడిగిన సమస్యలను వారు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ కనకయ్య , స్థానిక ఎస్సై బి నరేష్, గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సామాజిక కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**- ఎంపీడీవో శ్రీనివాస్....**



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో రైతు వేదికలో సోమవారం ఎంపీడీవో ఆధ్వర్యంలో ఇంటింటా కుటుంబ సర్వే శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే 6 తారీకు నుండి ఈ నెల 30 తారీఖు వరకు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. మండలంలో సర్వే కోసం ఎమ్యూనెటర్లుకు మరియు 8 మంది సూపర్వైజర్లుకు శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు ద్వారా సర్వే ఏవిధంగా చేయాలనేది, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులకు, పంచాయతీ కార్యదర్శులకు, వివో ఏ లకు, అందరికీ రైతు వేదికలో శిక్షణ ఇవ్వడం జరిగింది. సామాజిక ఇంటింటా కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని 6 తారీకు నుండి 30 తారీకు వరకు సర్వే పూర్తి చేయుటకు శిక్షణ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. మండల ప్రజలు తమ యొక్క కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ బుక్స్ సిద్ధంగా ఉంచుకొని ఉండాలని ఎంపీడీవో శ్రీనివాస్ కోరారు. ఇంటింటా కుటుంబ సర్వే నిర్వహించేటప్పుడు ప్రతి ఎమ్యూనెటర్ ఇంటి యజమాని తో సమాచారం సేకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రామకృష్ణ, ఏపీవో యాదవ రాజు, ఏబీఎన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నృత్యంలో ఇటు క్రీడల్లో రాణిస్తున్న డిఏవి విద్యార్థులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రేవులపల్లి గ్రామంలోని డి ఏ వి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి కళా ఉత్సవ పోటీలు ఈనెల 1,2.తేదీలలో హైదరాబాద్ సి సి ఆర్ టి వేదికగా నిర్వహించిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవాలలో రాష్ట్రంలోని 32 జిల్లాల నుంచి పాఠశాల విద్యార్థులు పాల్గొనగా జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన డి.ఏ.వి పాఠశాల ధరూర్ మండలానికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి కన్సోలేషన్ బహుమతిని అందుకొని జిల్లాకు గొప్ప పేరు తెచ్చారు. జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ ఐ అథ్లెటిక్స్ పోటీలు ఈనెల 2వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లాలో ఇండోర్ స్టేడియంలో జరిగిన ఎస్ జి ఎఫ్ ఐ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ లో డి.ఏ.వి. విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్షిప్ ను అందుకున్నారు. అటు నృత్యంలో ఇటు క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను మరియు వారికి చక్కటి శిక్షణను ఇచ్చిన పి.ఈ.టి.రవి, డాన్స్ మాస్టర్. శెట్టి అమరేష్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. యాదవ రెడ్డి,డి.ఏ.వి సంస్థల ఆర్.ఓ.శేషాద్రి నాయుడు, జెన్కో ఎస్.ఈ.సూరిబాబు మరియు జెన్కో సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.

సూర్య
www.suryaa.com
మంగళవారం
5 నవంబరు 2024

## గార్లపాడు మండల ఏర్పాటుకు వెంటనే కృషి చేయాలి
## గార్లపాడు జేపీసీ కమిటీ కో కన్వీనర్ వెంకట్ రెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకొని గార్లపాడు మండలం ఏర్పాటుకు కృషి చేయాలని గార్లపాడు జేపీసీ కమిటీ కో కన్వీనర్ వెంకట్ రామ్ రెడ్డి తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో గార్లపాడు జేపీసీ కమిటీ నాయకులు మాట్లాడుతూ, నారాయణపేట ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి గా ర్లపాడు మండలం ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే ఇ చిన్న మాట నిలబెట్టుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, గార్లపాడు మండల జేపీసీ నాయకులు జంగ0 ఆంజనేయులు ,వెంకటేష్, కృష్ణ, శ్రీహరి, రాజు, రామకృష్ణారెడ్డి, రవి, ధర్మారెడ్డి, చెన్నయ్య, మోహన్ గౌడ్, బచ్చన్న, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గత కొన్నేళ్లుగా కోర్టు చుట్టూ తిరుగుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** 2018లో గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను నిరసిస్తూ వ్యతిరేకించినందుకు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నేతలపై,కార్యకర్తలపై అక్రమ కేసు నమోదు చేయడం కోర్టు లో కేసులు ఉండడంతో కోర్టుకు హాజరవుతున్నామని, సోమవారం కోర్టుకు హాజరైన సందర్భంగా కోర్టు ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

## రోడ్డుకు ఇరువైపులా కంపచెట్ల తొలగింపు..



**వెల్దండ మేజర్ న్యూస్ :** రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు వేపుగా పెరగడంతో మండల పరిధిలోని కుప్పగండ్ల. పెద్దాపూర్ బీటీ రోడ్డు లో సోమవారం కుప్పగండ్ల మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో. జెసిబి సహాయంతో తన సొంత ఖర్చులతో కంప చెట్లను తొలగించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శేఖర్ మాట్లాడుతూ వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందులు గురవుతుండడంతో ఆయన ఈ చెట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో. గ్రామస్తులు దశరథం. శ్రీనివాస్ యాదవ్. లక్ష్మయ్య. పెద్ద మల్లేష్. చంద్రయ్య. ఆంజనేయులు గోరెటి మల్లేష్. తదితరులు పాల్గొన్నారు.

## వి.వో.ఏ .ల సమస్యలు పరిష్కరించాలి..
## జిల్లా నాయకులు చంద్రశేఖర్



**వెల్దండ మేజర్ న్యూస్ :** వి.వో. ఏ. ల సమస్యలు పరిష్కరించాలని జిల్లా నాయకులు చంద్రశేఖర్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో. మండల మహిళా సమైక్య కార్యాలయం ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న వివో లు ధర్నా నిర్వహించారు అనంతరం వారి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని. ఏపీఎం రాములకు అందజేశారు అనంతరం ఈ సందర్భంగా జిల్లా నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పనిచేస్తున్న వి.వో.ఏ.లకు గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం సెర్పు నుండి. 5000. గ్రామ సంఘం నుండి ఇవ్వాల్సిన 3000. మొత్తం కలిపి ఎనిమిది వేల గౌరవ వేతనం ఇవ్వాలని. గ్రామ సంఘం నుండి ఇవ్వాల్సిన 3000 ఇవ్వడం లేదని. గ్రామ సంఘాల నుండి ఇవ్వాల్సిన గౌరవేతనా న్ని వెంటనే ఇవ్వాలని. అదేవిధంగా శ్రీనిధి రికవరీ మొత్తం వీ.వో.ఏ.లు పనిచేస్తున్నప్పటికీ. గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న శ్రీనిధి. ఇన్సెంటివ్లను గ్రామ సంఘాలకు వెంటనే చెల్లించాలని. ప్రభుత్వ హామీ ప్రకారం గౌరవ వేతనం 20000 ఇవ్వాలని. 20 లక్షల సాధారణ భీమా మరియు ఆరోగ్య భీమా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో. జిల్లా నాయకులు. మణిపాల్. మండల కార్యదర్శి. వసంత. జహీద. జ్యోతి. సత్యవతి. సునీత. లక్ష్మి. దన్ సింగ్. వి. వో.ఏ. లు. తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు న్యాయం చేయాలి



**నవాబుపేట మేజర్ న్యూస్ :** విజయ డైరీ జరుగుతున్న అవకతవకల పైన సరియైన విచారణ జరిపించి పాడి రైతులకు న్యాయం చేయాలని, పెండింగ్ లో ఉన్న పాల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని పాడి రైతుల జిల్లా అధ్యక్షుడు కారుకొండ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ విజయ డైరీ మేనేజర్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో వరుసగా మంత్రుల పర్యటనలు.

**- అచ్చంపేట సమగ్ర అభివృద్ధికై పూర్తి స్థాయి అవగాహనతో మరియు పక్కా ప్లానింగ్ తో రూట్ మ్యాప్ సిద్ధం చేసుకుంటున్న ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ.**

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గంలో చాలా సార్లు పర్యటించిన జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉమామహేశ్వర క్షేత్రాన్ని మరియు నల్లమలలో పలు ప్రముఖ ఆలయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి పలుమార్లు పర్యటించిన టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. ఉమామహేశ్వర దేవస్థాన పాలక మండలి ప్రమాణస్వీకారానికి హాజరయిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విచ్చేశారు.దేవాదాయ శాఖ తరఫున దేవస్థానాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని మంత్రి కొండా సురేఖ హామీ ఇచ్చారు.అచ్చంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి సిద్ధమైన ఉప ముఖ్యమంత్రి %ఽ% ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అచ్చంపేట నియోజకవర్గంలో పలుమార్లు మంత్రి సీతక్కలి పర్యటనలు ఆదివాసీల సమస్యలపై మరియు పోడు భూముల సమస్యలపై మంత్రి సీతక్క నల్లమల పర్యటనతో పూర్తిస్థాయి అవగాహన ఏర్పడింది.గతంలోగా పని చేసిన అనుభవంతో మంత్రుల పర్యటనలను క్షణాల్లో సిద్ధం చేస్తున్నారు ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ.2004 నుంచి 2009 వరకు అప్పటి ఆర్థిక శాఖ మంత్రి రోశయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి వినోద్ కుమార్, హౌసింగ్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డీకే అరుణ,సోషల్ వెల్ఫేర్ మంత్రి రెడ్యా నాయక్ మరియు హోం మంత్రి జానారెడ్డిని అచ్చంపేటలో ప్రతి నిత్యం పర్యటించేలా చేశారు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చిక్కుడు వంశీకృష్ణ.వరుస ఓటములు ఎదురైనా మొక్కవోని దీక్షతో అచ్చంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే తపనతో రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తున్నారు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.అందులో భాగంగానే అచ్చంపేట నియోజకవర్గానికి పలుమార్లు అన్ని శాఖల మంత్రుల పర్యటనలను ఏర్పాటు చేస్తున్నారు.సిఎం రేవంత్ రెడ్డి సహకారంతో ప్రతి శాఖా మంత్రిని అచ్చంపేటకు పరిచయం చేసి, అభివృద్ధి కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేయడానికి కంకణ బద్ధులైన ఉన్నారు ఎమ్మెల్యే వంశీకృష్ణ. ఇప్పటికే టాటా గ్రూప్ వారితో ఆర్ ఐ టి ఐ ను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సహకారంతో అచ్చంపేట నియోజకవర్గంలో రాయ చెడ్ శివారులో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకి శంకుస్థాపన పూర్తి చేశారు.నల్లమలలో శ్రీశైలం వెళ్లేందుకు వీలుగా ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు పై సీఎం రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ కృషి వెలకట్టలేనిది. స్పోర్ట్స్ ఆథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి సహకారంతో అచ్చంపేటలో భారీ నిధులతో ఎన్టీఆర్ స్టేడియం విస్తరణ మరియు అత్యాధునిక సౌకర్యాల కల్పనకై ఫైల్ సిద్ధం చేస్తున్నారు.మద్దిమడుగు వద్ద కృష్ణా నది పైన వంతెన నిర్మాణానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిసిన చిక్కుడు వంశీకృష్ణ రెండు తెలుగు రాష్ట్రాల ఎమ్మెల్యే ల బృందాన్ని ఢిల్లీ పర్యటనకు సిద్ధం చేసిన చేస్తున్నారుపక్కా ప్లానింగ్ తో మరియు పూర్తి స్థాయి అవగాహనతో అచ్చంపేట సమగ్ర అభివృద్ధికై ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.అందులో భాగంగానే అచ్చంపేటకి అనుకున్నదే తడవుగా మంత్రుల పర్యటనలను సిద్ధం చేస్తున్నారు. విద్యా వైద్యం ఉపాధికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి అచ్చంపేట అభివృద్ధి లక్ష్యంగా కృషి పలువురితో ప్రశంసలను అందుకుంటున్నారు ఎమ్మెల్యే వంశీకృష్ణ.

## ఈ నెల 07 న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మాదిగల ధర్మయుద్ధ సదస్సు జయప్రదం చేయండి.

**- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సొట కాశిం మాదిగ మాదిగ. - మండల అధ్యక్షులు- గుద్దటి ప్రవీణ్ మాదిగ**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఈనెల 7వ తేదీన ఉమ్మడి మహబన్నగర్ జిల్లా మాదిగల ధర్మ యుద్ధ సదస్సును విజయవంతం చేయండి అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు ప్రవీణ్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని బాబు జాగ్జీవన్ రామ్ భవనంలో ఎమ్మార్పియిస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు సొట కాశిం మాదిగమాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలులో చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని అసెంబ్లీ లో ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని అన్నారు.తక్షణమే ఉద్యోగాల నియామకాల భర్తీ నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేస్తామని అవసరమైతే అందుకు ఆర్డినెన్సు తీసుకువస్తామని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఆ ప్రకటనకు ఎందుకు కట్టుబడి లేదని ప్రశ్నించారు.కమిటీలు,కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మాదిగల ధర్మయుద్ధ సదస్సును ఈ నెల 07 న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహిస్తున్నామని , ముఖ్య అతిథిగా ఈ ధర్మ యుద్ధ మహాసభ లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు "మంద కృష్ణ మాదిగ " పాల్గొంటారని అన్నారు.కావున అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి మాదిగలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాల్ రాజు, కొండల్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుద్దటి ప్రవీణ్, మండల నాయకులు మహేష్, ఉదయ్, కరుణాకర్, అనిల్ పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు వెంటనే డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** లక్కీ డీప్ ద్వారా ఎంపిక చేసిన బ్ధిదారులకు వెంటనే డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పోరాట సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు నరసింహ అన్నారు. సోమవారం డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పోరాట సంఘం ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ముట్టడి చేసి ధర్నా నిర్వహించారు, అనంతరం తాహసిల్దార్ ఇబ్రహీం కు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కీ డిప్ ద్వారా ఇండ్లు కేటాయించి 18 నెలల గడుస్తున్న లబ్ధిదారులకు ఇవ్వడం లేదని మండిపడ్డారు, ఐదు సంవత్సరాల క్రితం ఇండ్లు పూర్తయినప్పటికీ కొన్ని పెండింగ్ పనుల వల్ల గత ప్రభుత్వం లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపులో జాప్యం చేసిందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇటీవల ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో కరెంటు, వాటర్ కనెక్షన్ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు, దసరా, దీపావళికి ఇండ్లు ఇస్తారని ఆశగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు నిరాశ మిగిలిందన్నారు, లబ్ధిదారుల పట్ల నిర్లక్ష్యం వీడి వెంటనే డబల్ బెడ్ రూముల కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తాహసిల్దార్ ఇబ్రహీం మాట్లాడుతూ వారం రోజుల్లో లబ్ధిదారులకు పట్టాలిచ్చి ఇండ్లు అప్పజెప్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు, ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల సంఘం సభ్యులు లబ్ధిదారులు తస్లీమ్ బేగం, జూలేక బేగం, పార్వతమ్మ ,కృష్ణవేణి, భాగ్యలక్ష్మి, జయమ్మ, మరియు దాస్య ,శ్రీనివాసులు, అరుణ్, బాలకృష్ణ, మైనోద్దీన్ ,సుభాన్, వెంకటాచారి ,గడ్డం కృష్ణ, శేఖర్, జనార్ధన్, చంద్రయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని
## పి.డి.ఎస్ యు ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి



**వెల్దండ మేజర్ న్యూస్ :** విద్య రంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పి.డి.ఎస్. యు. ఆధ్వర్యంలో సోమవారం ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా మండల తహసిల్దార్. కార్తీక్ కుమార్ కు. సంతోష్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వివిధ సమస్యల వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా పిడిఎఫ్ నాయకులు సంతోష్ మాట్లాడుతూ బీసీ హాస్టల్ కు పెయింటింగ్ వేయించాలని. మినీరాల్ వాటర్. బాలికల కళాశాల హాస్టల్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని. మండలంలో నెలకొన్న విద్యార్థి రంగ సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో. పిడిఎస్యు నాయకులు మల్లేష్ .చింటూ. విద్యార్థినిలు స్పందన. శైలజ. కీర్తి తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757